ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఉండాలి

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

కామారెడ్డి, ఆగస్టు 9 : ప్రధాని మోదీ పిలుపు మేరకు ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 11 నుంచి 14వ తేదీ వరకు బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, కౌన్సిలర్లు శ్రీకాంత్, శ్రీనివాస్, నరేందర్, నాయకులు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూతనివ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రాజు

కామారెడ్డి, ఆగస్టు 9 : సమాజంలో దివ్యాంగ పిల్లలకు ప్రతి ఒక్కరూ చేయూతనిచ్చి వారిలో మానసిక స్థైర్యం నింపాలని డీఈవో రాజు విజ్ఞప్తి చేశారు. సమగ్ర శిక్ష కామారెడ్డి, భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (అలిమ్కో) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముంబై నుంచి వచ్చిన డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో సహిత విద్య సమన్వయకర్త కృష్ణ చైతన్య, గుణాత్మక విద్య సమన్వయకర్త వేణుగోపాల్, మండల విద్యాశాఖ అధికారి ఎల్లయ్య, స్థానిక ప్రధానోపాధ్యాయురాలు నరహరి రాజు, సమగ్ర శిక్షణ మన్వయ కర్తలు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల నియామక పరీక్ష

ఎల్లారెడ్డి/బాన్సువాడ రూరల్, ఆగస్టు 9: రేషన్ డీలర్ల నియామకం కోసం ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శుక్రవారం పరీక్షను నిర్వహించారు. ఎల్లారెడ్డి డివిజన్‌లోని ఎనిమిది రేషన్ దుకాణాల కోసం పలువురు దరఖాస్తు చేసుకోగా.. 54 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ తనిఖీ చేశారు. ఆయనవెంట పలువురు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 28 చౌక ధరల దుకాణాలకు డీలర్ల ఖాళీలను భర్తీ చేసేందుకు ఎస్ ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షకు 295 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, 287 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రాన్ని బాన్సువాడ ఆర్డీవో రాథోడ్ రమేశ్ తనిఖీ చేశారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

కామారెడ్డి, ఆగస్టు 9 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో భారతీయ జీవిత బీమా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్‌మేళా ద్వారా ఎల్ఐసీ అడ్వైజర్ పోస్టుల భర్తీ కోసం జాబ్ మేళా నిర్వహించారు. 70కి పైగా పాల్గొనగా 50 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఎల్ ఐసీ బ్రాంచ్ మేనేజర్ బిఎం కృష్ణమోహన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎల్ఐసీ బ్రాంచ్ ఏబీఎం ఇమాన్వ్ చౌహాన్, చీఫ్ ఇన్సురెన్స్ అడ్వైజర్లు శంకర్, నాగయ్య, రాజా రెడ్డి, బాలకిషన్, జయసింహారెడ్డి, సంతోష్, శ్రీనివాస్, మధుసూదన్‌రావు, ప్రదీప్ కుమార్ జైన్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

బిచ్కుందలో మాజీ ఎమ్మెల్యే షిండేను సన్మానిస్తున్న యూత్ సభ్యులు

కామారెడ్డిలో పుట్టలో పాలుపోసి పూజలు చేస్తున్న మహిళలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు 9: నాగుల పంచమి వేడుకలను జిల్లావ్యాప్తంగా ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయాన్నే పూజా సామగ్రి, పాలు తీసుకొని స్థానిక ఆలయాలు, పుట్టల వద్దకు వెళ్లారు. పుట్టల్లో పాలుపోసి నాగేంద్రుడిని వేడుకున్నారు. నైవేద్యాలను సమర్పించారు. జొన్న పేలాలను దారిపొడువునా చల్లుతూ ఇంటికి చేరుకున్నారు. ఇంట్లో తోబుట్టువులకు పాలతో కండ్లు కడిగారు. సోదరులు తమ తోచిన విధంగా ఆడ పడుచులకు కట్నం సమర్పించారు. అనంతరం అందరూ కలిసి విందు భోజనాలు ఆరగించారు. బిచ్కుందలోని శివనాగ మందిరం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఆయనను శాలువా కప్పి సన్మానించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆవు పాలు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీలోని పోచమ్మ ఆలయంలో ఉన్న పుట్టలో మహిళలు పాలు పోసి పూజలు నిర్వహించారు. బాన్సువాడలో బీఆర్ఎస్ తరపున నాగుల పంచమి సందర్భంగా ఆవు పాలను పంపిణీ చేశారు. షేక్ జుబేర్, రమేశ్ యాదవ్, సాయిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి ముత్యాల పోచమ్మ ఆలయంలో..

గోపాలపేట నల్లపోచమ్మ ఆలయంలో..

నస్రుల్లాబాద్‌లో..

క్రీడలతో మానసికోల్లాసం

పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

కామారెడ్డి, ఆగస్టు 9 : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.వీ.ఆర్.ఆర్.వరప్రసాద్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కోర్టులో న్యాయవాదులకు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులు ప్రతిరోజూ కేసు విషయాల్లో మానసిక ఒత్తిడికి ఉంటుందని, అప్పుడప్పుడూ ఇలాంటి ఆటలతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జి నాగరాణి, జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, అదనపు జూనియర్ జడ్జి దీక్ష, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోల శ్రీకాంత్ గౌడ్, జగన్నాథం, శ్యామ్ గోపాల్‌రావు, శంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చింతల గోపి, లైబ్రరీ సెక్రటరీ రజినీ కాంత్, అమృతరావు, దామోదరెడ్డి, రాజగోపాల్ గౌడ్, దేవరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ పార్క్ ప్రారంభం

చిల్డ్రన్స్ పార్క్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి, ఆగస్టు 9 : జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్‌ను చిన్నారులతో కలిసి ఎస్పీ సింధూశర్మ శుక్రవారం ప్రారంభించారు. పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ జార్జ్, టౌన్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, సీపీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ సీఐ తిరుపతయ్య, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

స్వగ్రామానికి చేరుకున్న మృతదేహం

మాచారెడ్డి, ఆగస్టు 4 : మాచారెడ్డి మండలం బంజపల్లి గ్రామ పరిధిలోని సిక్కులోనిలోద్ది తండాకు చెందిన గుగులోత్ నరేశ్(23) ఉపాధి నిమిత్తం దుబాయి వెళ్లాడు. అప్పుల బాధతో మనస్తాపం చెంది గత నెలలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దాదాపు పన్నెండు రోజులకు మృతదేహం శుక్రవారం గ్రామానికి చేరుకుంది. అంత్యక్రియలకు తండావాసులు తరలివచ్చారు.

ఆర్టీసీ బస్ బుక్ చేసుకుంటే 10 శాతం రాయితీ

కామారెడ్డి, ఆగస్టు 9 : శ్రావణమాసం సందర్భంగా ఆర్టీసీలో రాయితీని ప్రవేశపెట్టినట్లు డిపో మేనేజర్ ఇందిర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెండ్లిళ్లు, శుభకార్యాలు, విహార యాత్రలకు ఆర్టీసీ బస్‌లో ప్రయాణించేందుకు బస్ బుక్ చేసుకునే వారికి శ్రావణమాసంలో మాత్రమే 10 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి డిపాజిట్ లేకుండా బస్‌ను బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వేతనాలు చెల్లించాలని వినతి

బాన్సువాడ, ఆగస్టు 9 : బాన్సువాడలోని మాత శిశు దవాఖానలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ కార్మికులకు రావాల్సిన మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించేలా ఏహెచ్‌అండ్ ఎంసీహెచ్ సూపరింటెండెంట్ విజయ లక్ష్మికి తెలంగాణ మెడికల్ కాంట్రాక్టర్స్ వర్కర్స్ యునియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సయ్యద్ ఖమర్, సురేఖ, సంతోష గౌడ్, అనిల్, గంగారామ్, సంగీత, అనిత పాల్గొన్నారు.

సూపరింటెండెంట్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

బోర్లం క్యాంపులో శ్రమదానం

బాన్సువాడ రూరల్, ఆగస్టు 9 : మండలంలోని బోర్లం క్యాంపులో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో యువకులు శుక్రవారం శ్రమదానం నిర్వహించారు. యువజన సం ఘం భవనం సమీపంలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గంగాధర్, సంఘం సభ్యులు దత్తురాం, విష్ణువర్ధన్, సంజయ్, గణేశ్, బాలు, విజయ్, టోనీ, అన్వర్, బాలాజీ పాల్గొన్నారు.

షేర్ శంకర్ తండాలో వైద్యశిబిరం

రాజంపేట్, ఆగస్టు 9 : రాజంపేట మండల ఆర్గొండలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో పలువురు వృద్ధులకు వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందించామని వైద్యులు వెంకటేశ్వర్లు, చైతన్య తెలిపారు. కార్యక్రమంలో డీపీఎంవో శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, గ్రామస్తులు ప్రణీత్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, గోపి, సాగర్, మహేశ్, భాను, వృద్ధులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కామారెడ్డి, ఆగస్టు 9 : కామారెడ్డి మున్సిపల్ కార్మికురాలు గంగని జ్యోతి తల్లి గంగని ఎల్లవ్వ మృతి చెందగా ఆమె కుటుంబానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఆమె వెంట కౌన్సిలర్లు మమత సాయిబాబా, పాత శివ కృష్ణమూర్తి, వంశీ, నాయకులు జూలూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

కామారెడ్డి రూరల్, ఆగస్టు 9 : కామారెడ్డి ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఎన్నుకున్నారు. పట్టణ గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాస్, అధ్యక్షుడుగా సాయిలు, ఉపాధ్యక్షుడిగా వాసు, కార్యదర్శిగా రవీందర్, కోశాధికారిగా రాము, ముఖ్య సలహాదారుడిగా గోపి (రాజు),సభ్యులుగా రాము, నరసింహా, శ్రీనివాస్, రవి, వెంకట్, సంతోష్, నరేశ్, అశోక్‌ను ఎన్నుకున్నారు.

షెట్టర్లకు వేలం

వేలంలో పాల్గొన్న ఔత్సాహికులు

కామారెడ్డి రూరల్, ఆగస్టు 9 : కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో పీఏసీఎస్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం షెటర్లకు శుక్రవారం వేలం నిర్వహించారు. ఈ వేలంలో కామారెడ్డి సింగిల్ విండో చైర్మన్ పాత లక్ష్మణ్, వైస్ చైర్మన్ శంకర్ గౌడ్, డైరెక్టర్లు రాంరెడ్డి, గంగా గౌడ్, శంకరావు, రాజు, సంతోష్, రమేశ్, పోచయ్య, సొసైటీ సీఈవో మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

కోర్పోల్‌లో పాల్గొన్న ఆదివాసీ నాయక్‌పోడ్‌లు

ఘనంగా ఆదివాసీ దినోత్సవం

ఎల్లారెడ్డి రూరల్/ గాంధారి/ బాన్సువాడ/ బాన్సువాడ రూరల్/ లింగంపేట, ఆగస్టు 9: ఎస్టీ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆదివాసీ నాయక్‌పోడ్ జిల్లా అధ్యక్షుడు మొట్ట పెంటయ్య అన్నారు. ఎల్లారెడ్డిలోని గిరిజన బాలుర వసతిగృహంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన విద్యార్థులకు మిఠాయిలు పం చిపెట్టారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ప్రవీణ్‌కుమార్, జిల్లా కోశాధికారి సాయిబాబా, సిబ్బంది పాల్గొన్నారు. గాంధారి మండలంలోని చెన్నాపూర్, గౌరారం గ్రామాల్లో ఆదివాసీ నాయక్‌పోడ్ కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన కూడళ్లలో జెండాలను ఆవిష్కరించారు. ఆదివాసీ నాయక్‌పోడ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, మాజీ సర్పంచులు మల్లెబోయిన నారాయణ, కాశీరాం, మాజీ ఎంపీటీసీ సింగసాని శ్రీనివాస్, సింగసాని పండరి, బాల్‌రాజు, నర్సింహులు, విఠల్, సంగయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. బాన్సువాడ మండలంలోని హన్మాజీపేట్‌లో నాయక్‌పోడ్ సంఘ భవనం వద్ద జిల్లా సంఘం ప్రధాన కా ర్యదర్శి కొంకి గణేశ్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బో నాల సుభాష్, వడ్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు. లింగంపేట మండలంలోని కోర్పోల్ గ్రామంలో ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షుడు పుట్ట వెంకట్, నాయకులు కాశీరాం, రమేశ్, లక్ష్మణ్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీవో రమేశ్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

గౌరారంలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయక్‌పోడ్ కులస్తులు

ఉత్సాహంగా 'స్వచ్ఛదనం - పచ్చదనం'

● మొక్కలు నాటిన అధికారులు ● శుభ్రతపై గ్రామస్తులకు అవగాహన ● కామారెడ్డి, ఎల్లారెడ్డిలో ర్యాలీ

ఎల్లారెడ్డిలో ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది ర్యాలీ

చీనూర్‌లో కర్జూర మొక్కలు నాటుతున్న ఎక్సైజ్ సిబ్బంది

కామారెడ్డి/ ఎల్లారెడ్డి/ గాంధారి/ నాగిరెడ్డిపేట/ లింగంపేట/ మద్నూర్/ నస్రుల్లాబాద్/ బీబీపేట/ రామారెడ్డి/ డోంగ్లీ/ బిచ్కుంద/ నిజాంసాగర్/ భిక్కనూరు, ఆగస్టు 9: జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాల్లో శుభ్రత పనులు చేపడుతున్నారు. 'స్వచ్ఛదనం - పచ్చదనం'లో భాగంగా పారిశుద్ధ్య పనులు, మొక్కలు నాటే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా చివరి రోజు శుక్రవారం అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటించి పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. కామారెడ్డిలోని ఫారెస్టు డివిజన్ కార్యాలయంలో ఆయన మొక్కను నాటారు. అనంతరం అటవీ శాఖ అధికారులు నిర్వహించిన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కామారెడ్డి జిల్లా ఫారెస్టు ఆఫీసర్ నిఖిత, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ, కౌన్సిలర్లు శ్రీకాంత్, నరేందర్, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి రామారెడ్డిలో పర్యటించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల ప్రత్యేకాధికారి రాజేశ్వర్‌తో కలిసి మొక్కను నాటారు. ఫ్రైడే డ్రైడేలో భాగంగా గ్రామంలో పర్యటిస్తూ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కస్తూర్బాలోని వంట గదిని పరిశీలించారు. శుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. అక్కడ చేపడుతున్న మరమ్మతు పనులను త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డీఎల్పీవో శ్రీనివాస్, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, ఏపీవో ధర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్ పాల్గొన్నారు. ఎల్లారెడ్డిలోని అటవీశాఖ కార్యాలయంలో తహసీల్దార్ మహేందర్ ఫారెస్ట్ సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. అటవీశాఖ అధికారి ఓంకార్, ఫారెస్ట్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అటవీ శాఖ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధారి, చద్మల్‌తండాలో అధికారులు గ్రామస్తులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమాల్లో ఎల్లారెడ్డి డీఎల్పీవో సురేందర్, మండల ప్రత్యేకాధికారి బావయ్య, తహసీల్దార్ సతీశ్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, ఎఫ్ఆర్వో హిమచందన, ఎంపీవో లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట మండలంలోని చీనూర్ గ్రామ శివారులో ఎక్సైజ్ సీఐ షాకీర్ హైమద్ స్థానిక గౌడ కులస్తులతో కలిసి కర్జూర మొక్కలను నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాలని గౌడ కులస్తులకు సూచించారు. కార్యక్రమంలో పలువురు గౌడ కులస్తులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం, చీనూర్ గ్రామాల్లో ఎంపీడీవో ప్రభాకర్ పర్యటించారు. పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి తిరుపతి ఉన్నారు. లింగంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో ఫ్రైడే డ్రై డేను నిర్వహించారు. ఎంపీడీవో నరేశ్, ఎంపీవో మలహరి తదితరులు పాల్గొన్నారు. భిక్కనూరు మండలంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేకాధికారి షఫీయుల్లా పర్యటించారు. ఆయనవెంట ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లారా బాలికల పాఠశాలలో డీపీవో శ్రీనివాస్, జడ్పీ సీఈవో చందర్‌నాయక్ మొక్కలను నాటి నీరు పోశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో రాములు, ఎంపీడీవో రాణి, ఎంపీవో వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

రామారెడ్డిలో మొక్కను నాటుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

నస్రుల్లాబాద్ మండలం కంశెట్‌పల్లి, నాచుపల్లి గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి దయానంద్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీవో సూర్యకాంత్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాణి, ఆరోగ్య కార్యకర్తలు స్రవంతి, సుశీల, నాయకులు పాల్గొన్నారు. బీబీపేట మండలంలోని జనగామ పల్లెప్రకృతి వనంలో మండల ప్రత్యేకాధికారి నిత్యానందం మొక్కలను నాటారు. ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్, ఎంపీవో కృష్ణ, పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. డోంగ్లీలో రోడ్డుకు ఇరువైపులా తహసీల్దార్ రేణుకా చౌహాన్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆమె సూచించారు. పంచాయతీ కార్యదర్శి సవాయిసింగ్, నాయకులు పాల్గొన్నారు. బిచ్కుంద ప్రభుత్వ పాఠశాల ఆవరణలో డీపీఆర్వో చందర్‌నాయక్ మొక్కను నాటి నీరు పోశారు. జీపీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నిజాంసాగర్‌లో ఎంపీడీవో గంగాధర్ తదితరులు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★ "వరలక్ష్మీ వ్రతం" ఆఫర్... 1 ప్లాట్ బుకింగ్‌పై 2 గ్రాముల గోల్డ్ కాయిన్ ఫ్రీ... ఫ్రీ... 1 లక్షకే 121 గజాల ప్లాట్... ఎర్రచందనం మొక్కలతో నారాయణఖేడ్. Cont: 8500664291.
NT-332613
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఏటీఎం కార్డుల అప్పగింత

ఎల్లారెడ్డి, ఆగస్టు 9: పట్టణంలోని ఎస్బీ ఐ సమీపంలో రోడ్డుపైన దొరికిన రెండు ఏటీఎం కార్డులను గిరిజన యువకుడు సంగ్రామ్.. బాధితులకు అందజేశాడు. బ్యాంకు సమీపంలో సంగ్రామ్‌కు శుక్రవారం మధ్యాహ్నం రెండు ఏటీఎం కార్డులు లభించాయి. విషయాన్ని ఆయన స్థాని క వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేశాడు. మాచాపూర్‌కు చెందిన నారాగౌడ్, రత్నమ్మ వచ్చి వాటిని తీసుకున్నారు.

గ్రామ కార్యదర్శిని మార్చాలని వినతి

పెద్దకొడప్‌గల్, ఆగస్టు 9: తమ గ్రామ కార్యదర్శిని మార్చాలని కోరుతూ లిం గంపల్లి గ్రామ యువకులు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం వినతిప త్రం అందజేశారు. కార్యదర్శి రాజేందర్ సమయపాలన పాటించడం లేద ని, గ్రామ సమస్యలు పరిష్కరించడం లేదన్నారు.

నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన

రామారెడ్డి, ఆగస్టు 9: మండలంలోని ఉప్పల్‌వాయి గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులకు నూతన చట్టాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ కమిటీ డైరెక్టర్ ఎంఏ సలీం మాట్లాడుతూ.. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ కమిటీ జిల్లా సంయుక్త కార్యదర్శి సంకి రతన్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, జోనల్ అధ్యక్షుడు సిర్నాపల్లి ప్రదీప్‌కుమార్, న్యాయవాది ఈక శ్రీనివాస్, లింగమయ్య, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నాబాహూ సాఠే జయంతి

నివాళులర్పిస్తున్న నాయకులు

డోంగ్లీ, ఆగస్టు 9: మండలంలోని లింబూర్ గ్రామంలో అన్నాబాహూసాఠే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా సాఠే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఈ.తుకారాం, గైక్వాడ్ విలాస్, దిలీప్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో కౌన్సిల్ ఎన్నికలు